


# చినుకు స్పర్శ

సునీల్ గూరి



**'మనసు'కి ప్రేమించడం ఎవరూ నేర్పరు. 'ప్రేమ' తనను తానుగా పరిచయం చేసుకొని మనస్సుని ఆకర్షిస్తుంది. ఆ ఆకర్షణ మహత్యానికి మనసు తన్మయత్వం చెంది 'హృదయం'గా మారి ఆ ప్రేమలోనే తిరిగి విలీనమౌతుంది.**

★★★

స్నానం చేసి బాత్ రూం నుంచి వచ్చేలోగా మొబైల్‌లో రెండు మిస్స్‌డ్ కాల్స్ వున్నాయి. అందులో ఒకటి మా ఆఫీసు నుంచి సూపర్‌వైజర్ చేసింది. రెండోది నా జీవితంలో ఎప్పుడూ

రాదు అనుకున్న కాల్. రెండో నెంబరుకు ఫోన్ చేశాను. కోనసీమ యాసలో ఇంట్లో పనమ్మాయి చెప్పింది. ''లలితమ్మగారు బయలుదేరి ఐదు నిమిసాలయింది.

లలిత వెళ్లిపోయింది.

ఉదయం 7-10 ని...వర్షానికి సూచనగా ఆకాశం నల్లటి మేఘాలతో నిండిపోయింది.

***

ఓ ఆదివారం సిటీలో జరిగిన పుస్తక ప్రదర్శనలో పరిచయమైంది 'లలిత'. ఏ పుస్తకం కొనాలనే సంశయంతో గంటన్నర నుంచి పుస్తకాలను తిరగేస్తున్న నన్ను 'పుస్తకాల పురుగు'నేమో అని భ్రమ పడి ఆమె పలకరించింది. కొన్ని వందల మంది జన సమూహంలో లలిత నన్ను గుర్తించడం నాకో వింతగానే తోస్తుంది. అసలే అమ్మాయిలతో మాట్లాడాలంటే బిగుసుకుపోయే నాకు ఇంత అందమైన అమ్మాయి పరిచయమవడం ఓ వరంలా తోచింది. పరిచయమైన పదినిమిషాల్లోనే ఆమె గురించి చెప్పింది. అమెరికాలో తన ఫియాన్సీ(కాబోయే భర్త) ఉంటాడట. ఇంగ్లీషు పుస్తకాలు చదివితే భాషా సమస్య వుండదని చెప్పాడట. ఏ నవల మొదలుపెట్టినా మధ్యలోనే బోర్ వచ్చేస్తోందని, నాకు తెలిసిన ఏదైనా మంచి నవలని సూచించమంది. నా మీద ఆమెకు ఏర్పడ్డ నమ్మకానికి నాకు నవ్వొచ్చింది....

''అయన్‌ర్యాండ్ రాసిన ఫౌంటెన్ హెడ్'' చదవండి.

''బాగుంటుందా?''

''చాలా..''

''కథ ఏంటి?''

''కథ వుండదు. మనుషుల లోతైన వ్యక్తిత్వాలు వుంటాయి''

''ఔనా!''

అలా అయన్‌ర్యాండ్ మా స్నేహానికి పునాదులువేసింది.

***

వారానికొకసారైనా ఫోన్ చేసేవాడిని. చాలా సరదా మనిషి. తల్లిదండ్రులకి ఆమె ఇచ్చే గౌరవం ఆమె వ్యక్తిత్వాన్ని సూచిస్తుంది. కెమిస్ట్రీలో పిజీ పూర్తయిందని, కంప్యూటర్స్‌కి సంబంధించిన చదువు అంటే ఇష్టం లేదని చెప్పింది. పెళ్లి తర్వాత ఉద్యోగం చేయడం సుతరామూ ఇష్టం లేదంది.

వారం రోజుల్లో నేను చదివిన 'ఫౌంటెన్ హెడ్' పుస్తకాన్ని కేవలం నాలుగురోజుల్లో చదివేసింది. 'చాలా బాగుంది మీ పుస్తకం' అని నన్ను మెచ్చుకుంటే ఆ పుస్తకం రాసింది నేను కాదు అయన్ ర్యాండ్ అని నవ్వాను.

***

ప్రాజెక్టు పర్యవేక్షణకి మా చీఫ్ ఇంజనీర్‌తో మారుమూల గ్రామాల్లో జరిగిన క్యాంప్‌కి వెళ్లి తిరిగి వచ్చేసరికి నెలరోజులు గడిచిపోయాయి. మొబైల్ సిగ్నల్ లేదు. దగ్గరలోనే టౌన్‌కి వచ్చినప్పుడు ఇంటికి ఫోన్ చేసేవాడ్ని. లలితకి ఫోన్ చేస్తే ఫ్రెండ్స్‌తో కలిసి బయటికెళ్లిందని చెప్పారెవరో. ఇంకోసారి చేస్తే కూడా ఇంట్లో లేదు.

హైదరాబాద్‌కి వచ్చిన రోజే ఇంటర్నెట్‌లో మెయిల్స్‌లో చూస్తే లలిత పంపిన మెసేజ్ వుంది. ఇంకో రెండురోజుల్లో ఎంగేజ్‌మెంట్ అని పంపింది. బంధువులతో వాళ్లిల్లు హడావుడిగా వుంటుందని ఫోన్ చేయాలనిపించలేదు. వాళ్లింటి అడ్రెస్ చెప్పి చాలాసార్లు రమ్మంది. నేనే వెళ్లలేదు.

చివరకి ఎలాగోలా ఎంగేజ్‌మెంట్‌కి నేనొక్కడినే వెళ్లాను. లలిత తప్ప నాకక్కడ ఎవరూ తెలియదు. అందరూ కొత్త అయ్యేసరికి వింతగా తోచింది. నేరుగా వెళ్లి లలితను కలిశాను. తనకి కాబోయే భర్తని పరిచయం చేసింది. 'చికాగో' నుండి వచ్చాడట. చాలా అందంగా వున్నాడు. లలితకు తగ్గట్టుగా...

మరో రెండు నెలల తర్వాత మంచి ముహుర్తం వుందట. ఫియాన్సీ చికాగో తిరిగి వెళ్లాక మొబైల్‌కి ఫోన్ చేసింది. ఫంక్షన్‌లో భోంచేయకుండానే వెళ్లారేంటి అనేసరికి నాకేం చెప్పాలో తోచలేదు. అంత మందిలో నన్ను గమనించిందన్న ఆలోచన నన్ను సంతోషపెట్టింది.

***

ఇలా ఓ నెల రోజులు గడిచాయి. లలితతో సంభాషణలలో గతంలోలా సాంద్రత లేదు. ఆమె తరచూ తన కాబోయే భర్త గురించి చెబుతోంటే ఏదో బాధ కలగసాగింది. బాధకి కారణం ఆలోచిస్తే ఏదో 'గిల్టీఫీలింగ్'. ఒక రోజు, ఇంకో మంచి పుస్తకం పేరు చెప్పమంది. మళ్లీ 'ఫౌంటెన్ హెడ్' చదవమన్నాను. నవ్వింది. నేను చదివిన, నాకు నచ్చిన పుస్తకాల పేర్లు చెప్పాను. రాసుకుంది.

తెలుగు పుస్తకాల గురించి ఎంతో చెబుదామని వుండేది. తెలుగు సాహిత్యంలోని మహనుభావులు రచించిన గొప్ప రచనలని ఆమెకు పరిచయం చేయించాలని వుండేది. 'ఈ ఇంగ్లీషు పుస్తకాలే భాష మీద పట్టుకోసం చదువుతున్నాను. చూద్దాం. ఈ హాబీ వ్యసనంగా మారినప్పుడు మన పుస్తకాలను కూడా వదలను' అంది.

***

ఓ రోజు ఆఫీసు పని ముగించుకొని ఇంటికి వచ్చేసరికి రాత్రి పదిదాటింది. బయటే భోజనం చేసి వచ్చాను. వరండాలోకి వెళ్లి సిగరెట్ వెలిగిస్తుండగా ఫోన్ మోగింది. లలిత. తనకు కాబోయే భర్త వచ్చాడట. మాట్లాడమని ఫోన్ అతనికి ఇచ్చింది. నిరుత్తరుడినయ్యాను. ఒక్క క్షణంలో ఎన్నో ఉద్వేగావేశాలతో మెదడు కలవరపడింది. పావుగంట సేపు నా ఉద్యోగం గురించి, కుటుంబం గురించి మాట్లాడి లలితకు ఇంగ్లీషు నవలలు పరిచయం చేసినందుకు థ్యాంక్స్ చెప్పాడు. తనకు నచ్చిన పుస్తకాల గురించి కొద్ది సేపు మాట్లాడాడు. తిరిగి లలిత మాట్లాడుతూ, నా రూంకి వస్తాననేసరికి ఆశ్చర్యం అనిపించింది.

''శుభలేఖ ఇవ్వాలిగా... గుర్తులేదా వచ్చే వారమే పెళ్లి''అంది.

ఆమె చూపించే ఆప్యాయత, స్నేహం, మర్యాద నాకు ఇదివరకు అమ్మాయిలతో పరిచయం లేకపోయేసరికి కొత్తగా తోస్తున్నాయి కాబోలు. ఒక అమ్మాయిని చూసి 'ఆకర్షణ'కి గురవ్వడం ఒక కోణమైతే, అదే అమ్మాయికున్న వ్యక్తిత్వాన్ని చూసి ఆకర్షణకి గురవ్వడం ఇంకో కోణం.... ఈ రెండో ఆకర్షణే 'ప్రేమే' కాబోలు అని


చక్కని పెళ్లికి....

చిరకాల అనుబంధానికి....





శ్రీమతి & శ్రీ యలమంచి చిరంజీవిరావు

27 సంవత్సరాలుగా 4 రాష్ట్రాల్లో వేలాది యువతీ యువకులను ఒకటిగా చేసిన విశిష్ట చరిత్ర కలిగిన వివాహవేదిక "కాకతీయ మ్యారేజెస్ ప్రై॥ లి॥".

నేడే మీ సమీప కాకతీయ బ్రాంచ్‌ను సందర్శించండి. మీ కలల భాగస్వామిని కలుసుకోండి.

కాకతీయ మ్యారేజెస్ ప్రై. లిమిటెడ్

103, 109 & 203, విజయశ్రీ అపార్ట్‌మెంట్స్, చర్మాస్ వెనుక, అమీర్‌పేట్, హైదరాబాద్ - 500 073. ఫోన్ : 040-2374 7777, 09396 999 999


FREE Online Registration & FREE search

AN ISO 9001:2000 ORGANISATION

www.kaakateeya.com www.telugumarriages.com

www.kannadamarriages.com www.tamilmarriages.com

| | | | |
|---|---|---|---|
| అమీర్‌పేట్ | 098481 55222 | చెన్నై (అన్నానగర్) | 093839 99999 |
| కూకట్‌పల్లి | 093913 11444 | టి. నగర్ | 093400 99993 |
| ఆర్‌టిసి క్రాస్ రోడ్స్ | 040 27616263 | తాంబరం | 093400 99993 |
| దిల్‌సుఖ్‌నగర్ | 098485 66733 | బెంగుళూరు | 093429 39345 |
| విజయవాడ | 093922 92939 | జయానగర్ | 093429 39343 |
| గుంటూరు | 098485 35375 | మైసూరు | 093429 39342 |
| తెనాలి | 098480 31931 | కోయంబత్తూరు | 093457 94668 |
| విశాఖపట్నం | 098481 63833 | సేలం | 093855 99066 |
| రాజమండ్రి | 098485 35377 | మధురై | 093603 35233 |
| కాకినాడ | 098483 37378 | వెల్లూర్ | 093449 94400 |
| ఖమ్మం | 093470 59988 | తిరుచి | 098428 01111 |
| ఒంగోలు | 098487 11223 | పాండిచ్చేరి | 098421 27777 |
| నెల్లూరు | 098481 97222 | ఈరోడ్ | 093855 99011 |
| తిరుపతి | 098485 35378 | | |
| కర్నూల్ | 093900 33815 | | |




ఓ ఆలోచన, కాదు 'స్నేహం' అని ఇంకో ఆలోచన. నాకు ఆసరాగా నిలిచే ఆలోచన....

★★★

మరుసటి రోజు ఉదయం తనకు కాబోయే భర్తతో నా ఫ్లాట్‌కి వచ్చి శుభలేఖ ఇచ్చింది. ముగ్గురం కలిసి ఒక గంటపైనే గడిపాం. ఆ రోజు రాత్రి నాకు నిద్ర పట్టలేదు. నాకు తెలియకుండానే నా కనుల్లో కన్నీటి పొర కమ్ముకుంది. బయట సన్నటి ధారలతో వర్షం మొదలయ్యింది. మనస్సులోని ఆలోచనలు ఉన్నవి ఉన్నట్టుగా పేపర్‌పై పెడితే మనసు కుదుటపడుతుందని నా విషయంలో చాలాసార్లు రుజువయ్యింది. ఆ స్థితిలో మనస్సు నుండి ఇబ్బందికరమైన ఆలోచనలు వెళ్లిపోతాయి. అప్పుడు మనస్సు 'నిరాలోచన అంశంగా మారిపోతుంది. నా డైరీ తీసుకొని లలితపై నాకు గల అభిప్రాయాలూ, ఆలోచనలు రాయాలని నిర్ణయించుకున్నాను.

'నాకు లలితంటే ఇష్టమా?'

'ఇష్టము'

నేను తనని ప్రేమిస్తున్నానా?

'ప్రేమిస్తున్నాను'

తనని పెళ్లి చేసుకోవాలని నాకు వుందా?

'వుందా?'

ఉన్నా లాభం ఏంటి? ఆమె మనసిచ్చిన మనిషితో పెళ్లికి సిద్ధంగా వుంది కదా?

'ఉంది'

ఆమె నన్ను ప్రేమిస్తోందా?

'ఖచ్చితంగా లేదు'

నాతో స్నేహం చేయడానికి ఆమెకి అభ్యంతరం వుందా?

'లేదు...'

ఇన్నాళ్లుగా ఆమెతో నాకున్న బంధం... స్నేహం ఇంతేనా?

మరి ఆమె ప్రేమ నాకు వద్దా?

'కావాలి'

ప్రస్తుత పరిస్థితిలో అది సాధ్యమా?

'కాదు...'

ఇది రాయగానే మనసు ఊరట చెందింది.

★★★

ఆ మర్నాడు సాయంత్రం ఐస్‌క్రీం పార్లర్‌లో కలుసుకున్నాం. వాతావరణం చల్లగా వుండడంతో కొంచెం కష్టపడుతూ ఐస్‌క్రీం తింటూ అడిగాను.

''అమెరికా ప్రయాణం ఎప్పుడు?''

''అన్ని డాక్యుమెంట్స్ రెడీగా వున్నాయి. పెళ్లయిన వారం, పదిరోజుల్లో...'' అంది.

ఏదో తెలియని ప్రేరణతో చెప్పాను. ''మీ పెళ్లికి రాకపోతే బాధపడరుగా...''

ఒక్క క్షణం నిశ్శబ్దంగా నా కళ్లలోకి చూస్తూ 'అర్థం కాలేదు' అంది.

''అంటే నాకేమైనా అర్జెంటు పని పడి వీలుకాకపోతే మీరేం....'' నా మాట పూర్తి కాలేదు.

''ఓ స్నేహితుడు అనవలసిన మాటలేనా?'' ఆమెలో చురుక్కున కోపం. నిజంగా ఇటువంటి సందర్భం వస్తుందనుకోలేదు. ఆమె కూడా నాలాంటి మనిషే కదా. ఇప్పుడు నేనన్న మాటలు ఆమెలో కొత్త ఆలోచనలు రేపడం విషయం కాదు.

''మీరు గనుక నా పెళ్లికి రాకపోతే ఇక ఈ జన్మలో మిమ్మల్ని కలవను. కనీసం ఫోన్‌లో నైనా పలకరించను'' ఖరాకండీగా చెప్పింది లేస్తూ....

★★★

మిస్‌డ్ కాల్ ఇచ్చిన సూపర్‌వైజర్‌కి ఫోన్ చేసి ఆఫీసుకి బయల్దేరాను. నా ఫ్లాట్ నుంచి ఎయిర్‌పోర్టుకి ఇరవై నిమిషాలు ప్రయాణం. అయినా నాకు వెళ్లాలని అనిపించడం లేదు. ఫ్లైట్ టేకాఫ్ అయ్యుంటుంది. ఆకాశంలోకి ఎగిరిన ప్రతి విమానం నా అపార్టమెంట్ నుండి కనపడుతుంది. బైక్ తీసి బయల్దేరుతుండగా దూరంగా విమాన శబ్దం. అదే విమానమనుకుంటూ... నా ఆలోచన నిజమైతే అందులో లలిత వుంటుంది.

నా మనసులో వున్న ప్రేమ నన్ను ఆమె పెళ్లికి వెళ్లనివ్వలేదు. నేను పెళ్లికి రానని చూచాయగా ఓసారి చెబితేనే నాతో జన్మలో మాట్లాడనని కోపంగా వెళ్లిన లలిత ఇంటి నుంచి నాకు మిస్‌డ్ కాల్ రావడం...నా మీద లలితకు కోపం లేదా...?

గేటు దాటి కొంచెం దూరం వెళ్లానో లేదో, ఆకాశంలోని నల్లని మేఘాలలో నుండి ఓ చినుకు నన్ను చల్లగా స్పర్శించింది. ఆ స్పర్శ నాకు లలితతో వున్న స్నేహాన్ని గుర్తు చేసింది.

★